
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### 50 కిలోల బియ్యం స్వాధీనం

**ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి 50 కిలోల బియ్యం స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అవుషాపూర్‌లో జాతీయ రహదారిపై ఓవ్యక్తి రేషన్ బియ్యం సేకరించి తరలించే ప్రయత్నం చేస్తున్నాడనే సమాచారంతో ఘట్‌కేసర్ పోలీసులు చేరుకొని విచారణ జరిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపూరం జయతండాకు చెందిన భుక్య నర్సింహ్మా (37) గురువారం ఘట్‌కేసర్ పట్టణంలో రేషన్ కార్డుల నుంచి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి కోళ్లఫారానికి తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని 50 కిలోల బియ్యాన్ని సా ్వధీనం చేసుకున్నామని తెలిపారు. రేషన్ బియ్యం పది రుపాయాలకు కిలోచొప్పున కోనుగోలు చేసి కోళ్ల ఫారాల యాజమానులు వెంకటేశ్, సుదర్శన్‌రెడ్డిలకు 15 రుపాయలకు కిలోచొప్పున విక్రయిస్తున్నాడని నిర్ధారించారు. ఈమేరకు బియ్యం స్వాధీనం చేసుకొని భుక్య నరి ్మంహ్మాను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

**కడ్తాల్,నవంబరు 7 ప్రభాతవార్త :** ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని భూమిమీద జీవించే ప్రతి మానవుడు దైవానుగ్రహం కోసం పరితపించాలని కేరళకు చెందిన చంద్రమోహన్ నాయర్ గురుస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శివాలయ ఆవరణలో అయ్యప్పమాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆవరణ అంతా మాలధారణ స్వాములతో అయ్యప్ప నామ స్మరణతో మారుమోగుతుంది. డిసిసిబి డైరెక్టర్ ఆమన్‌గల్, కడ్తాల సింగిల్ విండోఛైర్మన్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యాన్న ప్రసాద బిక్ష కార్యక్రమాన్ని స్వాములతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ప్రతి మానవుడు పాప పనులకు దూరంగా ఉంటూ భక్తిభావం పెంపొందించుకోవాలని సూచించారు. నవంబర్ 7 నుండి ప్రారంభమైన నిత్యాన్న ప్రసాద భిక్ష కార్యక్రమం 60 రోజుల పాటు దిగ్విజయంగా కొనసాగించేందుకు గంప లక్ష్మయ్య ట్రస్టు ఛైర్మన్ వెంకటేష్ గుప్తా ముందుకు వచ్చారని తెలిపారు. అశోక్ గురుస్వామి, ధనరాజ్ గురుస్వామి, గురుస్వాములు భీముడు, సైదులు, బిక్కు, రాజు, శ్రీశైలం, మల్లేష్, శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులకు మహర్దశ..!

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



అక్కమ్మ చెరువులో చేపలు వదులుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ నవంబర్ 7 ప్రభాతవార్త** కుల,మత,వర్గ ప్రాంతీయ విభేదం లేకుండా సబ్బండ వర్గాలకు చేయూతనందిస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యంగా పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేస్తుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండలం నర్సప్పగూడ అక్కమ్మ చెరువులో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే నా ఆస్తి, నా ధైర్యం, నా బలగమని నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ మెట్టుకాడి సాయి,మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ యాదవ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమా రస్వామి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, నర్స ప్పగూడ మత్స్యశాఖ సంఘం సభ్యులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ఛాత్ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 07) :** ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్తర భారతీయులు ప్రతియేటా జరుపుకునే ఛాత్‌పూజలతో అందరు సంతోషంగా ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. షాద్‌నగర్‌లో గురువారం నిర్వహించిన చట్ పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహారీలు, ఉత్తరప్రదేశ్, గుజరాతీ భక్తులు చట్ పూజలను ఎంతో వైభవంగా జరుపుకుంటారని, ఈ పూజల్లో మహిళలు రోజంతా ఉపవాస దీక్షలు పాటించి, సాయంత్రం సూర్యుడికి, చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ తమ భర్తల సమక్షంలో ఉపవాస దీక్షలను విరమించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, కౌన్సిలర్, చింటు, నాయకులు పిల్లి శేఖర్, చెట్ల నర్సింహ్మా, జూపల్లి శంకర్, అడ్డు, రవి యాదవ్, అశోక్, గుడ్డు యాదవ్, బాబ ఘోరి, నవీన్, చెర్క శివ, శ్రీకాంత్, రాజశేఖర్, శ్రీనివాస్, నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాల వేలం

### జిల్లా రవాణాశాఖ అధికారి వెంకట్‌రెడ్డి

**వికారాబాద్,నవంబర్ 07, ప్రభాతవార్త:** జిల్లా లో వివిధ కేసుల సందర్భంగా సీజ్ చేసిన పలు వాహనాలను డిసెంబర్ 2న వేలం వేస్తున్నట్లు జిల్లా రవాణాశాఖ అధికారి పి.వెంకట్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో చాలా రోజుల నుంచి వివిధ కారణాల వల్ల సీజ్ చేసిన వాహనాలకు డిసెంబర్ 2 న బహిరంగ వేలం ద్వార విక్రయించనున్నటు తెలిపారు. ఈ వేలంపాట లో పాల్గొనాలనుకునే వారు దరకాస్తుకు రూ.500 లు, డిపాజిట్ కు రూ.1000 లు నగదు చెల్లించాలని, పూర్తి వివరాల కోసం జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం వికారాబాద్ నందు సంప్రదించాలని అయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9848528441 ఫోన్ నెంబరు క సంప్రదించాలని సూచించారు.

## ఉరి వేసుకుని మహిళ మృతి

**పరిగి రూరల్,నవంబర్ 07, ప్రభాతవార్త:** ఉరి వేసుకుని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామానికి చెందిన జయమ్మ (35) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మనస్తాపంతోనే జయమ్మ ఉరి వేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.

## కుల గణనలో ముదిరాజ్ పేరు చెప్పాలి



**బొంరాస్‌పేట్, నవంబర్ 7, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కులగణన జరుగుతున్నా నేపథ్యంలో ముదిరాజ్ సోదరులందరు తమ కులం ముదిరాజ్, తమ వృత్తి, చేపలు పట్టడం అని కులగనన చేయడానికి వచ్చి న అధికారులకు తెలుపాలని, అలా చేస్తే ఉద్యోగ రిజర్వేషన్, రాజకీయ పరంగా అవకాశం ఉంటుంది అని బొంరాస్‌పెట్ మండల అధ్యక్షులు గుండుగారి తిరుపతయ్య తెలిపారు. గ్రామాలలో ఉన్న ముదిరాజ్ సంఘాల నాయకులు సర్వే లో పాల్గొని ముదిరాజ్ పేరు రాసేవిధంగా చూడాలని వారు కోరారు. పీఏసీఎస్ వైస్ చెర్మన్ తొత్తున వోణి కృష్ణ ముదిరాజ్, కోడి వెంకటయ్య.ముదిరాజ్, దోమ అంజిలయ్య ముదిరా జ్, జుట్టు సాయిలు ముదిరాజ్, పాండు ముదిరాజ్, నర్సిములు ముదిరా జ్, కృష్ణ ముదిరాజ్, హన్మంతు ముదిరాజ్, పెంటయ్య ముదిరాజ్, కావాలి తిరుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు నారాయణరెడ్డి, ప్రతీక్‌జైన్



సర్వేను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 7 ప్రభాతవార్త :** ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. నార్సింగ్ మున్సిపాలిటీ కోకాపేటలో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ సి. నారాయణరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోకాపేటలో అపార్ట్‌మెంట్‌లో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్‌ను సర్వేకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్‌ను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సర్వే నిర్వహణ అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబర్, ఎన్యూమరేటర్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్‌కు కలెక్టర్ పలు సలహాలు, సూచనలు చేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ అన్నారు. సర్వేకోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆయా ఇళ్లను సందర్శించి ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా జర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నార్సింగ్ మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

#### జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకే ఇటింటి సర్వే

**పూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు సమగ్ర ఇటింటి సర్వే ఎంతగానో ఉపయోగ పడుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు.గురువారం పూడూరు మండల పరిధిలోని చెంచుపల్లి గ్రామంలో సామాజిక,ఆర్థిక, ఉపాధి, రాజకీయ,కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సర్వే నిమిత్తం అధికారులు వచ్చినప్పుడు తమ పూర్తి సమాచారాన్ని అందించి సహకరించాలని వివరించారు.ఎలాంటి తప్పులు లేకుండా,ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇంటి యాజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరుచాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ గ్రామానికి చెందిన భూములతో పాటు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకరాగా,చెంచుపల్లిలోని భూముల పాసుపుస్తకాలతో పాటు,భూముల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామంలో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయని గ్రామ ప్రజలు కలెక్టర్‌కు వివరించగా,వెంటనే స్పందించి విద్యుత్తు తీగలను సరిచేయించాలని సంబంధిత అధికారులను ఆదేవించారు.గ్రామంలోని అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అల్ఫాబెట్స్ నంబరింగ్ గురించి పిల్లలను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం పిల్లలకు నోట్స్‌బుక్స్, పెన్సిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, తహశీల్దారు భరత్,ఎంపిడిఓ పాండు,ఎంపిఓ,పలు శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



చెంచుపల్లిలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్,తదితరులు



తాండూరులో ఇంటింటి సర్వేలో పాల్గొని పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోరారు. గురువారం తాండూరులోని 27వ వార్డులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే దేశంలోనే ప్రథమమని ఉద్ఘాటించారు. సర్వే లో తీసుకున్న వివరాల వల్ల ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. ఎవరైనా వలస వెళ్ళిన వాళ్ళకు కూడా స్థానికంగా ఉన్న నాయకులు సమాచారం అందించి, సర్వేలో పాల్గొనేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి విద్య, వైద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావంతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రతి ఒక్కరు సర్వేకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. సర్వేలో పాల్గొనే అధికారులు కూడా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఇది ఒక గొప్ప సామాజిక సంక్షేమ కార్యక్రమమని ఆయన కొనియాడారు.

## రామమందిరం నిర్మాణానికి భూమిపూజ



రామాలయం నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న ప్రజలు

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ని భక్త సమాజం దగ్గర సీతారామస్వామి దేవాలయ నిర్మాణ నిమిత్తం భూమి శుద్ధి, హోమ కార్యక్రమం గ్రామప్రజలు, పూజారులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువారం సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణ నిమిత్తం భూమి శుద్ధి, హోమము, పూజ కార్యక్రమము జరుపుటకు గ్రామ పురోహితుల నిర్ణయం మేరకు, పెద్దలు, యువకులు, భక్తులు అందరు కలిసి నిర్వహించడం జరిగింది. గణపతి పూజ, స్వస్తి పుణ్యవచనం, గోపుజా, నవగ్రహ పూజ, రుద్ర హోమం అఘోర హోమం, ఉదకశాంతి హోమం మరియు సీతారామచంద్రస్వామి అభిషేక కార్యక్రమం.మంత్రోచ్చరణ, భూ వరాహ హోమం ( కాపలా బురుజు, 3 బావులు వాటిని శుద్ధి చేయడం)మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ. మధ్యాహ్నం 1 గంటలకు అన్నదానం సాయంత్రం 6గంటలకు భజన, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గతంలో సీతారామ స్వామి దేవాలయ నిర్మాణం నిమిత్తం భూమి కొ ుగోలు కోసం విరాళం ఇచ్చిన దాతలు, గ్రామ ప్రజలు అందరు ఇట్టి హోమము, పూజ, తదుపరి జరిగే అన్నప్రసాదం స్వీకరించి, భజన కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి: చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:** ప్రజలు చెత్తసేకరణ వాహనాల్లోనే చెత్త వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డులోని బాలాజీనగర్‌లో గురువారం ఆమె పర్యటించి పారిశుద్య పనులను పర్యవేక్షించారు. పట్టణ ప్రజలు సహకరించి చెత్తను బయట వేయకుండా వాహనాల్లో వేయాలని పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని ఆమె కోరారు. వాహనాల్లో చెత్తసేకరణను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని ఇంటింటికి వచ్చే వాహనాల్లోనే చెత్త వేయాలని తెలిపారు.వార్డులో నిర్వహి స్తున్న సమగ్ర కులగణన సర్వేను ఆమె పరిశీలించి ఏనుమురేటర్లతో వివరాలు తెలుసు కున్నారు.



బాలాజీనగర్‌లో చెత్తసేకరణను పరిశీలిస్తున్న చైర్‌పర ్సన్ పావనియాదవ్

## రాజకీయ క్రీనీడలో కొనుగోలు కేంద్రాలు

### డిసిఎంఎస్ సెంటర్లపై కాంగ్రెస్ నేతల ఫోకస్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ఎండనక వాననక రైతులు పండించిన పంటలపై రాజకీయం పడగ విప్పింది. ప్రభుత్వ ధాన్యం కొ ుగోలు కేంద్రాలను తమ కనుసన్నల్లో నడిపేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. గతంలో బీఆర్ ఎస్ నేతలు ఈ సెంటర్లపై పెత్తనం చలాయించగా ఇప్పుడు కాంగ్రెస్ నేతల వంతు అయిందని విమర్శలు వస్తున్నాయి. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో 128 వరి ధాన్యం కొ ుగోలు కేంద్రాలు తెరిచారు. వారిలో 61 కేంద్రాలు పీఏసీఎస్ ల పరిధిలో ఉండగా 34 సెంటర్లు ఐకేపీ, మరో 31 చోట్ల డీసీ ఎంఎస్ సిబ్బంది కొ ుగోళ్లు చేపట్టానున్నారు. అయితే, పీఏసీ ఎస్ లలో బీఆర్ఎస్ చైర్మన్లు ఉన్న చోట డీసీఎంఎస్ సెంటర్లను, మరికొన్ని చోట్ల అగ్రికల్చర్ మార్కెట్ అధికారులు, ఇంకా ఐకేపీ సిబ్బంది ద్వారా వడ్లు కొనుగోలు చేసేందుకు సమాయాత్తం అయ్యారు. వాస్తవానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వచ్చే డీసీఎంఎస్ లో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య కేవలం 27 మంది మాత్రమే. కానీ అవుట్ సోర్సింగ్ ద్వారా రెండు నెలల కోసం సిబ్బందిని ఏర్పాటు చేసుకొని కొనుగోళ్లు చేపడుతుంటారు. ఆరంభం నుంచీ డీసీఎం ఎస్ నిర్వహణపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. దాదాపు ముప్పై ఏళ్ల చరిత్ర చూస్తే డీసీఎంఎస్ కొ ుగోళ్లలో అవకతవకలు వెలుగు చూసాయి. వడ్లు, కందులు, పెసర, మినుములు, సోయా, మొక్కలు కొనుగోలు చేసినప్పుడల్లా పారదర్శకంగా నిర్వహించలేదని రైతుల నుంచి విమర్శలు వచ్చాయి. నాలుగేండ్ల క్రితం కందుల కొనుగోళ్లలో కొడంగల్ సెంటర్లో కోటి రూపాయల భారీ స్కామ్ జరిగింది. ఇంకా ఆ కేసు నుంచి సంస్థ బయట పడలేదు. పలువురు అధికారులు, సిబ్బందిపై కొడంగల్ పీఎస్ లో క్రిమి నల్ కేసులు నమోదు అయ్యాయి. అప్పట్లో బీఆర్ఎస్ నేతలు ఈ కేసు నుంచి సునాయాసంగా తప్పించుకున్నారు. రైతుల ఖాతాల్లో కాకుండా స్కామ్ సూత్ర దారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. అయితే డీసీఎం ఎస్ అధికారులు ఆదర బాదరగా వారి నుంచి డబ్బులు రికవరీ చేసి నేరుగా రైతులకు చెల్లించారు. ఇది నిబంధనలకు విరుద్ధం. రికవరీ చేసిన డబ్బు లను బ్యాంకు లో జమ చేసి రైతు ఖాతాలో జమ చేయాలి. అలా కాకుండా అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఇదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నందున కందుల కేసుపై సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. డీసీఎంఎస్ కేంద్రాల లో తూకాల లో నా మోసం చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. నేతల కనుసన్న లలో బస్తాపై అదనంగా 4 కిలోల మేరకు ధాన్యం తూకం వేసి సొమ్ము చేసుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఖాళీ బస్తా బరువు ప్రకారమే అదనపు తూకం కింద ధాన్యం సేకరించాలి. ఈ సెంటర్లపై జిల్లా యం త్రాంగం సరైన దృష్టి పెట్టనందున మోసాలు జరుగు తాయని అం టున్నారు. ఈసారి పగడ్బంధీగా నిర్వహించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## దేవుని భూములకు శఠగోపం

**మాడ్గుల, నవంబర్ 7,ప్రభాత వార్త:** దేవాదాయ శాఖకు చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు కబ్జాదారుల కబంధ హస్తాలలో చిక్కుకుంటున్నాయి. కొంతమందికి ప్రభుత్వ భూములంటే అంగట్లో సరుకులాగా మారిపోయింది. ప్రభుత్వ భూములే కాకుండా సిలీంగ్, భూధాన్, దేవాదాయా, అసైన్డ్, వక్ఫ్ భూముల పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. ఈ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడి రియల్ వ్యాపారులకు అప్పగించేందుకు ఓ ఆర్ సి, ఎన్వోసీలు ఇస్తున్నారు. ప్రధానంగా ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని అసైన్డ్, సిలీంగ్, భూధాన్, దేవాదాయా, వక్ఫ్ భూములకు వందల సంఖ్యలో ఎన్వోసీలు, ఓఆర్సీలు ఇచ్చి రియల్ వ్యాపారులకు అండగా నిలబడిన వైనం ఉంది. అందులో భాగంగానే మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని దేవాదాయా భూములకు గత ఆర్డీవో ఓఆర్సీ ఇచ్చారు. ఈ భూమిపై స్థానిక ప్రజలు ట్రిబ్యూనల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో అప్పటి రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పందించి తిరిగి విచారణ చేపట్టాలని ఆర్డీవోను ఆదేశించారు. అయినప్పటికి అప్పటి ఆర్డీవో వెంకటాచారి తమకేమీ సంబంధం లేనట్లు నిర్లక్ష్యంగా వ్యవహారించారు. ఆ తర్వాత స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు.

> మాన్యాలపై
> రియాల్టర్ కన్ను
> దేవాదాయ
> భూమికి ఓఆర్సీ
> -ఇబ్రహీంపట్నం
> గత ఆర్డీవో ఓఆర్సీ జారీ
> -రియల్ వ్యాపారికి
> రెవెన్యూ భరోసా

#### ధరణి చట్టానికి విరుద్ధంగా ఓఆర్సీ

రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఆర్కపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 88,241,242,283 సర్వే నెంబర్లలోని 33 ఎకరాల 20 గుంటల దేవాదాయా శాఖ పరిధిలోని భూమికి ఆర్డీవో వెంకటాచారి ఓఆర్సీ నెంబర్ బి/2200/2020,15జులై 2022న జారీ చేశారు. ఈ భూమి మొత్తం ఆంజనేయస్వామి దేవాలయం పరిధిలోనే ఉంది. ఈ దేవాలయంలో సేవలు చేసే పూజరులకు జీవోనాసాధికోసం మాత్రమే భూమిని ఉపయోగించుకోవాలి. కానీ ఆ భూమిపై ఏలాంటి హక్కులగానీ ఆ పూజరికి ఉండవు. ఎందుకంటే ఎప్పుడో సుమారు 45 యేండ్ల కిందటే ఆ గ్రామాన్ని వదిలేసిన పూజరి వారసులు వచ్చి ఆ భూమి తమదేనని దర్జాగా విక్రయించారు. అయితే భూ రికార్డు ప్రకారం పట్టాదారుడి కాలంలో ఆంజనేయస్వామి దేవాలయంగా కాస్తుకాలంలో అప్పటి పూజరి పేరు నమోదైయింది. అదే క్రమంగా రికార్డుల్లో పూజరి పేరుతో కాస్తుకాలంలో వస్తున్నపటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన ధరణి భూ చట్టం ప్రకారం యాజమానికే సర్వ హక్కులు కల్పించింది. కానీ రెవెన్యూ అధికారులు గత ప్రభుత్వం తీసుకోచ్చిన భూ హక్కు చట్టాలను కాలరాసే విధంగా ఓఆర్సీలు జారీ చేశారు. ఏ లెక్కన చూసిన పూజరికి ఈ దేవాదాయ భూములపై ఏలాంటి హక్కులు లేవు. ఎందుకంటే ఆంజనేయ స్వామి దేవాలయం శిథిలమై యేండ్లు గడుస్తున్నప్పటికే ఆ పూజరి సేవలు మానేశాడు. ఆ తర్వాత స్థానిక ప్రజలు కలిసి గుడి పునర్నిర్మాణం చేసుకోని పూజలు చేయడం ప్రారంభించారు. నిత్యం జరిగే పూజ కార్యక్రమాల నిర్వహణకు ఈ భూమని దేవాదాయ శాఖాధికారులు కౌలు కోసం వేలం వేయడం జరిగింది. అందులో భాగంగానే స్థానిక ప్రజలు దేవాదాయ భూముల నుంచి వచ్చే కౌలు ఆదాయంతో నిత్యం పూజలు చేయడం ఆనవాయితీగా మారింది. ఇలాంటి సందర్భాలను గమనించకుండా అప్పటి రెవెన్యూ డివిజన్ అధికారి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానికులు ఆ దేవాదాయ భూమిని కాపాడుకోవాలని విశ్వ ప్రయాత్నలు చేస్తున్నారు.

#### స్థానికుల పట్టుదలతో ఓఆర్సీకే పరిమితం

దేవాలయ భూములను కాపాడుకోవాలనే స్థానికుల సంకల్పం నెరవెరిందని చెప్పవచ్చు. గుట్టుచప్పుడు కాకుండా పూజరి వారసులు రియల్ వ్యాపారులతో కుమ్మక్కై చేసిన కుట్రను నిలిపివేసేందుకు స్థానిక ప్రజలు ఒక్కటైయ్యారు. అయితే అప్పటి ఆర్డీవో ఓఆర్సీ ఇచ్చేటప్పుడు పాటించాల్సి న నియమాలను పాటించకుండా జారీ చేయడంపై విమర్శలు వచ్చాయి. నిబంధనల ప్రకారం ఓఆర్సీ ఇచ్చేముందు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రజా అభిప్రాయ సేకరణ నిమ్మిత్తం నోటీసు జారీ చేయాలి. కానీ ఏలాంటి నోటీసులు జారీ చేయకుండా స్థానికులు అభ్యంతరం తెలుపుతారని లోపాయికారిగా ఓఆర్సీని జారీ చేశారు. అయినప్పటికి పట్టువిడని విక్రమార్కుడిలాగా గ్రామస్థులు రికార్డులో ఓఆర్సీని అమలు చేయకుండా స్థానికులు అడ్డుకు న్నారు. ప్రస్తుతం స్థానికులు కోర్టు చుట్టూ, ట్రైబ్యునల్ చుట్టూ తిరుగుతున్నారు. చివరకు ఈ భూమిని ఆంజనేయ స్వామి దక్కించుకుంటారా... రియల్ ఎస్టేట్ మూట దక్కించుకుంటుందా అని ఆర్కపల్లి గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## జలమండలి కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళతా



జల మండలి యూనియన్ నాయకులతో బి.మహేష్‌కుమార్‌గౌడ్

**సైఫాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** గత దశాబ్ధకాలంగా పెండింగ్‌లో ఉన్న జల మండలి కార్మికుల సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారించేందుకు కృషి చేస్తానని టి-పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ కార్మికులకు హామీ ఇచ్చారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం జలమండలిలో పనిచేస్తున్న 650 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జలమండలి (ఐఎన్‌టియుసి) కాంగార్ యూనియన్ అధ్యక్షుడు ఎం.రాజీరెడ్డి నేతృత్వంలో యూనియన ప్రతినిధి బృందం మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని, జలమండలిలో పనిచేస్తున్న కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, తద్వారా ఐఎన్‌టియుసిని బలోపేతం చేస్తూ వచ్చే జలమండలి ఎన్నికల్లో కాంగార్ యూనియన్‌ను గెలిపించుకుని సిఎంకు బహుమతిగా ఇవ్వాలని మహేష్ కుమార్‌గౌడ్ సూచించారు. యూనియన్ నాయకులు రామరాజు, భూమయ్య, సురేష్‌బాబు, సురేష్ తదితరులు మాట్లాడుతూ జలమండలిలోని ఉద్యోగులకు హెల్త్ కార్డుల పంపిణి, ఖాళీగా ఉన్న 3 వేల పోస్టులు భర్తీ, పదోన్నతులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు.

## మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



బషీర్‌బాగ్ చౌరస్తాలో మహేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బిసి నాయకులు

**సైఫాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే ప్రారంభించిన నేపథ్యంలో బిజెపి శాసన సభ పక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బిసి సంక్షేమ సంఘం నాయకులు గురువారం బషీర్‌బాగ్ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిసి నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రమ్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బిసిలకు రిజర్వేషన్‌లు కల్పిస్తామని ప్రకటిస్తే దీన్ని చూసి ఓర్వలేక బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా వ్యాఖ్యలు చేసి బిసిలను కించపరుస్తున్నారని ఆరోపించారు. తక్షణమే మహేశ్వర్‌రెడ్డి బిసిలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే బిజెపి నాయకులకు పుట్టగతులు లేకుండా చేస్తామని వారు హెచ్చరించారు.

## చాత్ పూజ వేడుకలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ నవంబరు7,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పత్తి కుంట వద్ద కార్తీక మాస పూజలో భాగంగా ఉత్తర్ రాష్ట్ర ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్ రాష్ట్ర ప్రజలు నిర్వహించే చాట్ పూజలో ఎమ్మెల్యే పాల్గొని చాట్ పూజ విశిష్టతను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...ఉత్తర రాష్ట్ర ప్రజలు చేసుకునే అతి పవిత్రమైన చాట్ పూజలో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచానికి వెలుగు ప్రసాదించే ఆ సూర్య భగవానున్ని ప్రార్థించడమే చాట్ పూజ ప్రత్యేకత అని తెలిపారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ వేడుకలు

**ముషీరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ ఆవిర్భావ వేడుకలు దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఆవిర్భావ వేడుకలను భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ఛీఫ్ కమీషనర్ బుర్ర వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ కుంటుపడిందని, ఇకపై సంస్థ బలోపేతానికి కృషి చేద్దామని తెలిపారు. సంస్థ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డైమండ్ జూబ్లీగా మూడు రోజులపాటు వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగుల అరెస్టు

**కొంపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త**

ప్రగతినగర్‌లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహానినన ఇటీవల ధ్వంసం చేసిన నలుగురు దుండగులను బాచుపల్లి, బాలానగర్ జోన్ ఎస్‌ఓటి పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 4వ తేదీన అర్ధరాత్రి సమయంలో ప్రగతినగర్‌లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారనే జగ్గా మధుసూధన్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. గురువారం మధ్యాహ్నం బాచుపల్లి, బాలానగర్ జోన్ ఎస్‌ఓటి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఈ కేసులో నిందితులైన నలుగురిని అరెస్టు చేశారు. బాచుపల్లి పరిధిలోని 191 కాలనీ, ప్రగతినగర్‌కు చెందిన నిందితులు కొప్పడి నవీన్, వరలక్ష్మీ నరసింహ, తన్నరు బ్రహ్మయ్య, కూరాల ప్రవీణ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ నలుగురు నిందితులు విగ్రహం సమీపంలో తరచుగా రాత్రి సమయంలో మద్యం సేవించడానికి వచ్చేవారు. గాంధీ విగ్రహం ఏర్పాటు తరువాత, అక్కడ మద్యం సేవించడానికి ఇబ్బందిగా ఉందని భావించి విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు విచారణలో తేలింది. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసినందుకు గాను బాలానగర్ జోన్ డీసీపీ బాచుపల్లి పోలీసు అధికారులు, ఏసీపీ కూకట్‌పల్లి, ఇన్స్‌పెక్టర్ బాచుపల్లి, బాలానగర్ జోన్ ఎస్‌ఓటి సిబ్బందిని అభినందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన అభ్యసన అందిస్తాం

అత్తాపూర్ నవంబరు7,ప్రభాతవార్త : సంప్రదాయ పాఠ్యపుస్తకాల్లోని అభ్యసన తీరును మార్చడానికి రూపొందించిన ఇంటెలిజెంట్ పుస్తకం టెక్‌బుక్‌ను అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ గ్రూప్ విడుదల చేసింది. ఈ సందర్భంగా సీఈఓ సుమీత్ మెహతా మాట్లాడుతూ.....టెక్ బుక్ తో, మేము ప్రస్తుత తరగతి గది, పాఠశాల వ్యవస్థలలో ప్రతి విద్యార్థి అభ్యసన ప్రయాణాన్ని సమూలంగా మారుస్తున్నట్లు వెల్లడించారు.

# గంధంగూడలో ఘనంగా ఛట్‌పూజ



"ఛాట్‌పూజ"లో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి.

**నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త :** బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గురువారం ఛట్‌పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తి,శ్రద్దల మధ్య జరుపుకున్న ఈ వేడుకలో రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని భక్తులందరికి ఛట్‌పూజ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మంలో ప్రకృతిని ఆరాధించే అనేక పర్వదినాలున్నాయని, వాటిలో ఈ ఛట్‌పూజ ఒకటని వివరించారు. ప్రతీ సంవత్సరం దీపావళి వేడుక అనంతరం ఆరవ రోజు ఈ ఛట్‌పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీన్ని సూర్య షష్టి వ్రతం అని కూడా పిలుస్తారన్నారు. ప్రకృతి ఆరోరూపం అయిన ఛఠీమైయాను భక్తి,శ్రద్దలతో కొలుస్తారని తెలిపారు. మూడు రాత్రులు, నాలుగు పగళ్లు ఈ ఆచారాలు పాటిస్తారని, నదుల్లో పవిత్ర స్నానాలు చేసి, ఉపవాస దీక్షలు విడుస్తారన్నారు. నా పూర్వ జన్మ సుకృతం వల్లనే ఇంతటి ఘన చరిత్ర ఉన్న ఛట్‌పూజ పర్వదినంలో పాల్గొనే అవకాశం లభించిందని తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పర్వదినాలు మన సంస్కృతిని భావి తరాలకు అందించేందుకు, మనలను సంఘటితం చేసేందుకు, మన సంస్కృతిని ఆచరించేందుకు ఉపకరిస్తాయన్నారు. ఈ వేడుకల్లో ఉత్తర భారతదేశానికి చెందిన వేలాది మంది భక్తజనం పాల్గొన్నారు.

## టిపిసిసి మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నేత వెంకట్రావు



టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నేత ఉరిటి వెంకట్రావు,గంగిరెడ్డి రవీందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నేతలు ఉరిటి వెంకట్రావు,గంగిరెడ్డి రవీందర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా పీసీసీ చీఫ్ బాధ్యతలు చేపట్టిన తరువాత మహేష్‌కుమార్ గౌడ్‌ను శేరిలింగంపల్లి నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉరిటి వెంకట్రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమన్వయంతో ప్రగతిపథంలో నడుస్తుందని, రాష్ట్ర ప్రజల జీవితాలల్లో కొత్తవెలుగులు నింపుతుందన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్‌ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజాక్షేత్రంలోనికి మరింత ముందుకు తీసుకెళుతూ,పార్టీ పటిష్టతకోసం పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక వన భోజనాలు



బండ్లగూడ కార్పోరేషన్‌కు చెందిన మహిళలతో కలిసి "కార్తీక వన భోజనం" కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ లతా ప్రేమ్‌గౌడ్.

**నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో కార్తీక వన భోజనం కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం బండ్లగూడకు చెందిన మహిళలతో కలిసి మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ మృగవని పార్కులో జరిగిన వన భోజనంలో పాల్గొని మహిళలందరితో కలిసి ఆడి,పాడి ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మంలో ఆచరించే ప్రతీ పద్దతి, జరుపుకునే ప్రతీ పర్వదినం వెనుకాల ఆరోగ్య రహస్యం, ప్రకృతిని ఆరాధించడం దాగి ఉన్నాయని తెలిపారు. యుగ యుగాల నుంచి సనాతన ధర్మంను ఆచరించే వారంతా ప్రకృతి సిద్దంగా, ధర్మబద్దంగా, నీతివంతంగా జీవనం సాగించారని తెలిపారు. ఇతర మతాలకు చెందిన వారు మనదేశాన్ని వందల ఏళ్లు పాలించి మనలను మన సంస్కృతికి దూరం చేయాలని అనేక కుట్రలు చేశారన్నారు. నేటి ఆధునికత పేరుతో కొంతమంది వెస్టర్న్ కల్చర్‌కు అలవాటు పడి తల్లివంటి మన ధర్మంకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. పెద్దలంతా మన ధర్మంను పాటిస్తూ బిడ్డల చేత పాటింప చేయాల్సిన అవసరం ఉందని మేయర్ లతాగౌడ్ వివరించారు.

## రోడ్డుపై కూలిన చెట్టును తొలగించిన యువకులు

### - అభినందించిన స్థానికులు



బండ్లగూడ-కిస్మత్‌పూర్ రోడ్డుపై కూలిన చెట్టును తొలగిస్తున్న స్థానిక యువకుల దృశ్యం

**నార్సింగి, నవంబర్ 7 ప్రభాతవార్త :** గురువారం ఉదయం బండ్లగూడ నుంచి కిస్మత్‌పూర్‌కు వెళ్లే రోడ్డుపై భారీ వృక్షం కూలిపోయింది. అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. సరిగ్గా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలోనే ఈ చెట్టు కూలడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ లతాగౌడ్ భర్త ప్రేమ్‌గౌడ్ తన అనుచగణంతో అక్కడికి వెళ్లి చెట్టు కొమ్మలను విరిచి రోడ్డు పైనుంచి తొలగించారు. దీంతో విద్యార్థులు తమ పాఠశాలలకు, వాహనదారులు గమ్యస్థానాలకు వెళ్లారు. యువకులు స్పందించిన తీరుపట్ల స్థానిక ప్రజలు ప్రశంసల జల్లు కురిపించారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సికింద్రాబాద్, నవంబర్ 7 ప్రభాతవార్త:**

గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాంధీ ఆస్పత్రి వెయిటింగ్ హాల్‌వద్ద దాదాపు 55 సంవత్సరాలున్న వ్యక్తి స్పృహతప్పి పడి ఉండడంతో సిబ్బంది ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని చిలకలగూడ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే ఆమరణ నిరాహార దీక్ష

### -యాదవహక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రాములుయాదవ్, వంశీమోహన్‌యాదవ్ తదితరులు


**హైదరాబాద్, నవంబర్ 7,ప్రభాతవార్త:**

రాష్ట్ర కాబినెట్‌లో యాదవ కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలని లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసినవ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాష్ట్రంలో 20శాతం ఉన్న యాదవ్, కురుమలు కాంగ్రెస్‌పార్టీకి గంపగుత్తగా ఓట్లు వేశామన్నారు. ఈనేపథ్యంలో యాదవులు, కురుమలకు మంత్రి పదవి, మూడు ఎమ్మెల్సీలు, యాదవ్ కార్పొరేషన్ తోపాటు మరో 5కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని గొల్లకురుమలందరినీ ఐక్యం చేసి తమ సత్తా ఏంటో ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వంశీమోహన్‌యాదవ్, గుడిసె శ్రీనివాస్‌యాదవ్, చిలకల శ్రీనివాస్‌యాదవ్, గంగన్న బోయిన రవియాదవ్, ఐలేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించి లక్ష్యం సాధించాలి : సైకాలజిస్ట్ డాక్టర్. లక్ష్మణ్

**చార్మినార్,నవంబరు 7 ప్రభాతవార్త :** జీవితంతో ఒత్తిళ్లను జయించి తమ లక్ష్యాన్ని సాధించినవారే తరువాతి తరాలకు మార్గదర్శకులవుతారని ప్రముఖ సైకాలజీస్ట్ డాక్టర్.లక్ష్మణ్ అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాల సోషల్ సైనెన్స్ విభాగాలు,కేరీర్ గైడెన్స్ సెల్ గురువారం సిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాసం-ఒత్తిడి నిర్వాహణ అన్న అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్.లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు,యువత చిన్న,చిన్న విషయాలకే ఒత్తిడికి లోనవుతున్నారని,ఒత్తిడి వల్ల ఉత్తమ ఫలితాలను సాధించలేక పోతున్నారని తెలిపారు.మంచి ఆలోచన, క్రమశిక్షణ,ఉన్నత లక్ష్య ంతో కూడిన జీవితంతోనే విజయం ఆధారపడి ఉంటుందని ఆయన తెలియజేశారు.విద్యార్దులు దురలావాట్లకు అలవాటు పడి చదువుకు దూరం కావటంతో పాటు ఒత్తిడికి లోనవుతున్నారని ఆయన తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాల భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు ద్వారా విద్యార్దులుచిన్న,చిన్న విషయాలకు డిప్రెషన్‌కు గురికాకుండ మనోధైర్యంతో విద్యపై దృష్టి పెట్టె అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్. నీరజ మాట్లాడుతూ ప్రభుత్వ సిటీ కళాశాల విద్యార్దులు ఎదుర్కొంటున్న సమస్యలను కౌన్సిలింగ్ కోసం మెంటార్ మెంటీ విధానం ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డాక్టర్.కృష్ణవేణి,డాక్టర్ కోటీశ్వరరావు,లతారాణి,డాక్టర్ తిరుపతి,డాక్టర్ అవినాష్,డాక్టర్ లక్ష్మీ నారాయణ,డాక్టర్ భూపాల్,అనిల్,డాక్టర్ మల్లిఖర్జున్ లు పాల్గొన్నారు.

## శ్యామ్‌రావు ముదిరాజ్‌ను పరామర్శించిన బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్



రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన కాంగ్రెస్ నాయకుడు శ్యామ్‌రావు ముదిరాజ్‌ను పరామర్శిస్తున్న బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

**చార్మినార్,నవంబరు 7 ప్రభాతవార్త :**

పాతబస్తీ కందికల్‌గేట్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌రావు ముదిరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు.రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్,బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్)లు కలిసి గురువారం కాంగ్రెస్ నాయకులు శ్యామ్ రావు ముదిరాజ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.

# నేడే పెళ్లి..వరుడు పరార్

**కంటోన్మెంట్,నవంబర్ 7 ప్రభాతవార్త:** తెల్లవారితే పెళ్లి ఉండగా ఓ పెళ్లి కొడుకు పరారైన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వధువు తల్లి,తండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు వరుడిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. కొంపల్లి ప్రాంతానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న ఓ యువతితో గత నెండు నెలల క్రితం నిశ్చితార్థం అయింది. శుక్రవారం (నేడు) కంటోన్మెంట్ డైమాండ్ పాయింట్ సమీపంలోని ఓ పంక్షన్ హాల్‌లో వివాహం జరుగాల్సి ఉంది. ఇందులో భాగంగా వరుని, వధువు కుటుంబ సభ్యులు బంధు మిత్రులకు,స్నేహితులకు, శ్రేయాభిలాసులకు వెడ్డింగ్ కార్డులను అందజేశారు. వధువు తండ్రి నిశ్చితార్థం రోజున 10 లక్షల రూపాయలను వరకట్నం ఇచ్చారు. ఈ ఈ నెల 6వ తేదీన వరుడి సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ తీసుకొని ఇంటో ్లి నుంచి కనిపించకుండా పారిపోయాడు. దీంతో ఆందోళన చెందిన వధువు తల్లిదండ్రులు మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ సౌమ్య దర్యాప్తు చేసస్తున్నారు.

## వైద్య ప్రతిభామూర్తి యల్లాప్రగడ సుబ్బారావు : ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి



యల్లాప్రగడ సుబ్బారావుకు నివాళులు అర్పిస్తున్న సిరికొండ మధుసూదనాచారి, పొత్తూరి సుబ్బారావు, కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

**చిక్కడపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త:** యల్లాప్రగడ సుబ్బారావు వైద్యశాస్త్రానికి, జీవ రసాయనిక శాస్త్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా తెలుగు శాస్త్రవేత్త, క్యాన్సర్‌ను నయం చేసే ఔషదాన్ని అభివృద్ధి చేసిన డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ మధమనిషి రుగ్మతలు ఎన్నింటికో ఆయన మందును కనిపెట్టారని, కెన్సర్ చికిత్సలో ఉపయోగించేందుకు మెథోట్రెక్సేట్‌ను అభివృద్ధి చేసిన వ్యక్తి యల్లాప్రగడ సుబ్బారావు అని అన్నారు. చర్మ, కంటి, జననేంద్రియాలు, ఉదర, మూత్రకోశ వ్యాధులు, నిమోనియా వంటి ఎన్నో జబ్బులను మానవాళి సమర్ధవంతంగా తట్టుకుంటోందంటే..మనిషి ఆయుఃప్రమాణం పెరిగిందంటే కేవలం ఎల్లాప్రగడ సుబబ్బారావు అని అన్నారు. సాహితికిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ ఔషధ రంగంలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసిన డాక్టర్ సుబ్బారావు ఒకప్పుడు ఆయన జీవించి ఉండడం వల్లే నేడు మనమంతా ఆరోగ్యంగా, సజీవంగా ఉంటున్నామని, ఆయన కృషి వల్లే దీర్ఘాయుష్షుకు బాటలు పరిచిందన్నారు. కార్యక్రమంలో యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, గాయనీ గరిమెల్ల సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలోని పార్కులను అభివృద్ధి చేయండి



డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉమామహేష్

**జగద్గిరిగుట్ట, నవంబర్ 7, ప్రభాతవార్త**

గత నెల ప్రజావాణిలో పార్కులను అభివృద్ధి చేయాలని సిపిఐ నాయకులు వినతిపత్రం ఇస్తే ఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారిచేసి వెంటనే అభివృద్ధి అయ్యేలా చూడాలని గురువారం గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డికి సిపిఐ బృందం మరోసారి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట రాజీవగృహకల్పలోని పార్కులు నిరుపయోగంగా ఉన్నాయని, అందులో మట్టి, వ్యర్థాలు వేస్తున్నారని, రాత్రి సమయంలో గంజాయి, మదుబాబులకు అడ్డాగా మారాయని, వెంటనే మరమత్తులు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని కోరారు. ఆదేవిధంగా రాజీవ్‌గృహకల్పలో రోడ్డుకు ఇరువైపులా డబ్బాలు వేసుకొని ఆ వ్యాఆపారం మాటున వెనుక ఉన్న స్థలాన్ని ఆక్రమించడానికి చూస్తున్నారని ఇదే విషయం పత్రికలో వచ్చాయని దీంట్లో జిహెచ్‌ఎంసి కాంట్రాక్టర్ హస్తం ఉందని కూడా వచ్చాయని దీన్ని అలాంటి వారు మున్సిపల్‌కు ఎలాంటి సబంధం ఉన్నా వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# తీన్మార్ మల్లన్న తీరుపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం

### యూత్‌కాంగ్రెస్ నేత గూడూరు నిఖిల్ రెడ్డి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నిఖిల్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 07,ప్రభాతవార్త:**

సిఎం రేవంత్‌రెడ్డి, కేబినెట్‌లోని మంత్రులపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శలు గుప్పించడంపై పార్టీలోని పలువురు నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తీన్మార్ మల్లన్నను తన్నీ తరమడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సిద్దంగా ఉన్నారని భువనగిరి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిఖిల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న వ్యవహార శైలిపై త్వరలో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు అంతా తెలుసునంటూ వాగుతున్నాడని తనకు నేరుగా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సన్నిహిత సంబంధాలున్నాయంటూ ప్రచారం సైతం చేసుకుంటున్నాడన్నారు. తద్వారా రాహుల్ గాంధీ మన్ననలు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని అగ్రనాయకులను ఏ మాత్రం లెక్క చేయకుండా తీన్మార్ మల్లన్న ప్రగల్బాలకు పోతున్నాడని ..ఈ నేపథ్యంలో తీన్మార్ మల్లన్న జాగ్రత్తగా ఉండాలంటూ నిఖిల్ రెడ్డి హెచ్చరించారు. పార్టీలోని సీనియర్లను సైతం వాడు వీడు అంటూ సంబోదిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు ఒక్క దుకాణం పెట్టే తీన్మార్ మల్లన్న బీసీలను మధ్య పెట్టి కొత్త దుకాణం తెరిచాడని ఈ దుకాణాన్ని సైతం ఎత్తేస్తాడని విమర్శించారు. తీన్మార్ మల్లన్నతో తస్మాత్ జాగ్రత్త అంటూ బీసీలకు నిఖిల్ రెడ్డి హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రెడ్డిలు, బీసీల మధ్య చిచ్చు పెట్టి.. వివాదం రాజయాలనే ఆలోచనలో తీన్మార్ మల్లన్న ఉన్నారని నిఖిల్ రెడ్డి ఆరోపించారు.

## దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఏకం కావాలి

### - సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్




సమావేశంలో ఎన్.బాలమల్లేష్

**సైదాబాద్ నవంబరు7,ప్రభాతవార్త :**

బిజెపి మతోన్మాద, మనువాద విధానాలకు ఎండగట్టేందుకు వామపక్షా పార్టీలని ఏకమై దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ కోరారు. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బిజెపి సంకీర్ణ ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేస్తూ మనువాద ఫాసిస్టు పాలనకు పునాదులు వేస్తోందని ఆయన మండిపడ్డారు. రష్యాన్ అక్టోబర్ విప్లవ విశిష్టతకు గుర్తుచేస్తూ బుధవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటి (సిసిసి), ఎంసిపిఐ (యు) సంయుక్త ఆధ్వర్యంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులుమతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ జరిగింది. ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్, కె. గంగాధరన్, మంగత్ రాం పాస్లా (ఆర్ ), మద్దికాయల అశోక్ ఓంకార్, కిరణ్ జిత్ సింగ్ సెఖోన్ ( ఎంసిపిఐ(యు), సాదినేని వెంకటేశ్వర్ రావు (న్యూ డెమోక్రసీ), పిజె జేమ్స్ సిపిఐ (ఎంఎల్ )రెడ్ ఎం.ఎస్. జయకుమార్, ఎన్.ఎస్.మూర్తి (సిపిఐ ఎంఎల్ లిబరేషన్), కె.జి.రాంచందర్( మాస్ ),గుర్రం విజయ్ సిపిఐఎంఎల్), జె.జానకి రాములు (ఆర్ విమలక్క (అరుణోదయ సాంస్కృతిక)లు హాజరై ప్రసంగించారు.

## కులగణనలో నోకాస్ట్.. నో రెలిజియన్ కాలమ్ చేర్చాలి

### కుల నిర్మూలన సంఘం డిమాండ్

**హైదరాబాద్,నవంబర్ 7,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కులగణనలో నొక్యాస్ట్ నో రిలీజన్ కాలమ్ను చేర్చాలని కుల నిర్మూలన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి వహీద్, డీఎల్ కృష్ణ చందు కోరారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్లోక్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1971 నుంచి కుల నిర్మూలన సంఘం పనిచేస్తుందని, గడిచిన 53 సంవత్సరాలలో తమ సంఘం వందలాది కులాంతర, మతాంతర వివాహాలు చేయడం ద్వారా కుల వివక్షను తగ్గించామన్నారు. సమగ్ర కులగణనలో నో క్యాస్ నో రిలీజ్ కాలమ్ను చేర్చాలని గత నెల 31, 1వ తేదీల్లో బీసీ కమిషన్ చైర్మన్, బీసీ సంక్షేమ శాఖ మంత్రులకు వినతి పత్రాలు సమర్పించామని, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సామాజిక సర్వేలో కులాంతర, మతాంతర వివాహాలు, కుల, మత రహితుల వివరాలను సేకరించాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారిని, వారి పిల్లలను ఆదర్శ భారతీయులుగా గుర్తించి వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సికింద్రాబాద్ ట్రాఫిక్ పోలీసులు బోయిన్‌పల్లి ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ సందర్భంగా హెల్మెంట్ లేని వారిపై కేసులు బుక్ చేస్తున్న దృశ్యం




నెక్లెస్ రోడ్‌లో బీహార్ సేవాసంఘ్ ఆధ్వర్యంలో జరిగిన చాట్ పూజలో పాల్గొన్న సభ్యులు

## సీనియర్ అసిస్టెంట్‌కు జైల్, జరిమానా

**అత్తాపూర్ నవంబరు7,ప్రభాతవార్త :** లంచం కేసులో పట్టుబడిన రాజేంద్రనగర్ జిహెచ్‌ఎంసి సినియర్ అసిస్టెంట్ జిలగం వెంకటేశ్వర రావుకు ఎసిబి కోర్టు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించింది.పూర్తి వివరాల్లో వెళ్లితే....రాజేంద్రనగర్ జిహెచ్ ఎంసి సర్కిల్‌లో గతలో పని చేసిన సినియర్ అసిస్టెంట్ జిలగం వెంకటేశ్వర రావు శాస్త్రీపురంలో ప్లాట్ మ్యూటేషన్ కోసం 2013-2014లో యాజమాని నుండి 20వేల రూపాయల లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేయడంతో లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.అయితే గురువారం ఈ కేసులో ఎసిపి కోర్టు సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రావుకు సంవత్సరం జైల్ శిక్షతో పాటు 20వేల జరిమానా విధించిందినట్లు వెల్లడించింది.

## ప్రజాస్వామిక సెక్యులర్ శక్తులు ఏకం కావాలి

### -కమ్యూనిస్టు కోఆర్డినేటర్ కమిటీ జాతీయ కన్వీనర్లు మంగత్‌రాంపాస్ల, మద్దికాయల అశోక్ ఓంకార్

**చిక్కడపల్లి, నవంబరు 7 ప్రభాతవార్త:** దేశంలో కమ్యునిస్టు, వామపక్ష, ప్రజాస్వామిక సెక్యులర్ శక్తులు మతోన్మాద కార్పొరేట్ ఫాసీజానికి వ్యతిరేకంగా పీడిత ప్రజా ఐక్య ఉద్యమాలకు నేతృత్వం వహించాలని కమ్యునిస్టు కోఆర్డినేటర్ కమిటీ జాతీయ కన్వీనర్లు మంగత్‌రాంపాస్ల, మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కమ్యునిస్టు కోఆర్డినేటర్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ ఎంసిపిఐ(యు) తెలంగాణ రానరష్ట కార్యదర్శి గాదగోని రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా మంగత్ రాంప్లా,మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ఈ ఐక్య పోరాటాల నిర్మాణం ద్వారానే దేశంలో అన్ని రకాల ప్రజా వ్యతిరేక నియంతృత్వ కార్పొరేట్ పాలనను నిర్మూలించడం జరుగుతుందన్నారు.ఈ సెమినార్ స్పూర్తితో దేశవ్యాప్తంగా ఐక్యప్రత్యామ్నాయ ప్రజా ఉద్యమం నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.



సుభాష్‌నగర్ ఛట్ పూజకు హాజరైన కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



**మాడ్గుల, నవంబర్ 7, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మాడ్గుల మండలంలో సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా ఇంటి నంబరు,యజమాని పేరు నమోదు కార్యక్రమంలో ఎంపిడిఓ పద్మావతీ తమ సిబ్బందితో కలిసి మండలంలోని నల్లచెరువు, బ్రా హ్మణపల్లి,కొత్త బ్రా హ్మణపల్లి, కాశగూడ, అవురుపల్లి గ్రామాలలో పాల్గొని సర్వే సరళని పరిశీలించారు.

## మృతుల కుటుంబాలకు డిపిఆర్ ఆర్థిక చేయూత

**తలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త**

తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన వట్టేల సత్యమ్మ వృద్ధాప్యంతో మృతి చెందారు. గాజుల షకిల్ అనారోగ్యం తో 15 రోజుల క్రితం చనిపోవడం జరిగిందివిషయం స్థానిక కాంగ్రె స్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి (డిపిఆర్) మృతుల ఆత్మకు శాంతి చేకూ రాలని భగవంతుని ప్రార్థిస్తూ ఇరు కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల ద్వారా కుటుంబాలకు కలిపి రూ. 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లె కేడి అంబాజీ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్య క్షులు ఎండి ఆరిఫ్ కాంగ్రెస్ నాయకులు ఎండి మహమూద్, సిహెచ్ లింగం యాదవ్,పుల్జాల విష్ణులకు మల్ల మల్లేష్‌లకు మల్ల అజయ్, వద్దే రాము, రిపోర్టర్లు సిహెచ్ విష్ణువర్ధన్ యాదవ్, విశేఖర్ యాదవ్, గ్రామ స్తులు నంది గొండ వెంకటయ్య, నంది గొండ శ్రీను పాల్గొన్నారు.

## కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**తలకొండపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త** పలు కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వట్టేల సత్యమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ తనవంతుగా మృతురాలి కుటుం బానికి రూ. 6000 వేల ఆర్థిక సహాయాని అందిం చారు. అనంతరం వెంకటపూర్ గ్రామానికి చెందిన బసమోని దుర్గ య్య వృద్ధా ప్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలు సుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,..జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలియ జేస్తూ తనవంతుగ మృ తుని కుటుంబానికి రూ. 6000 వేల ఆర్థిక రూపాయలు మొత్తం 12000వేలు సహాయం అందించారు. జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, మస్కు వెంకటయ్య, వెంకటయ్య గౌడ్, వద్దే మధు, యాదయ్య, జంగయ్య, పరంధాములు, శ్రీశైలం, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శాఖ కార్యకర్తలు శ్రమదానం



**తలకొండపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త** గట్టుఇప్పలపల్లి శివాజీ శాఖ ఈరోజు గురువారం సేవాదిన్ సందర్భంగా గట్టుఇప్పలపల్లి వెం కటరావుపేట్ గ్రామ రహదారి పక్కలో చెట్లు మొలవడం ద్వారా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు చాలాసార్లు ప్రమా దాలు జరిగాయి. అది గమనించిన ఆర్ఎస్ఎస్ శాఖ కార్యకర్తలు శ్రమదానం చేయడం జరిగింది ఈరోజు వాటిని తొలగించడం జరిగింది మంచి పనిని నలుగురితో పంచు కోవడం ఒక మంచి అలవాటు నిస్వా ర్థతో చేసే సేవ సమా జానికి ఎంతో స్ఫూర్తిదాయ కం జినుకుం ట్లభాస్కర్ సాయిరాం రమేష్ మహేష్.రాజ్ కుమార్. శేఖర్ శరత్ ప్రవీణ్ పాల్గొన్నారు. .

## ధాన్యం సేకరణ పక్కాగా జరగాలి

**నర్సాపూర్ రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పక్కాగాజరగాలని నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధి తుజాల్‌పూర్ గ్రామంలో ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు.సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యచరణ తో ముందుకు పోవాలన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఎవైన ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిదే గెలుపు

**బిజెపి మండల ప్రదాన కార్యదర్శి దశరథం**

**చిన్నశంకరంపేట, నవంబర్ 7,ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దశరథం అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులకు, కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాల వివరాలను ఇంటికి చేర్చేలా కృషి చేయాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన సమయంలో గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.

**విశ్వసించగల బ్రాండ్‌గా బిబిజి**

రియల్ ఎస్టేట్ రంగంలో విశ్వసించగల బ్రాండ్ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ అనిసంస్థ సిఎండి ఎంవీ మల్లికార్జునరెడ్డి తెలిపారు.బిల్డింగ్‌బ్లాక్స్ గ్రూప్ 2007లో స్థాపించబడిందన్నారు. హైదరాబాద్‌లో ప్రధానకార్యాలయంకలదన్నారు.ప్లాట్‌డెవలప్‌మెంట్‌లోహైపర్‌స్పెషలైజ్డ్ ఆర్గనైజేషన్‌గా స్థిరపడిందన్నారు.

# శిథిలావస్థలో కులవృత్తి..!

**క్షౌర వృత్తిదారులకే క్షౌవరం చేస్తున్న ఆధునిక వ్యాపారం**
**కుల వృతిని వదిలి పరవృత్తి వైపు నాయీ బ్రాహ్మణులు**
**కులంతో సంబంధం లేకుండా ఆధునిక వ్యాపారాల జోరు**
**ప్రభుత్వం నుంచి కొరవడిన సహకారం**

**షాద్‌నగర్, నవంబరు 7, ప్రభాతవార్త, :** కుల వృత్తిని మరవకురా గువ్వలచెన్నా అన్నది ఆనాటి మాట.. కులవృత్తిని వదిలేద్దాం అంటూ వృత్తిని నమ్ముకున్న కులస్థులు ఇతర ఉపాధి మార్గాల బాట పడుతున్నారు. ఇది ఈనాటి నాయీ బ్రాహ్మణుల బ్రతుకు వేట. కార్పొరేట్ ప్రభావాలతో కులంతో సంబంధం లేకుండా ఆధునిక వసతులతో సెలూన్‌లు ఏర్పాటు చేస్తున్న వ్యక్తులు కుల వృత్తిదారులను తమ వృత్తికి దూరం చేస్తున్నారు. అలా నిర్వహించ గలిగే ఆర్థిక స్థోమత లేని నాయీ బ్రాహ్మణులు వృతిని వదిలి వేరే మార్గాలు అన్వేషిస్తున్నారు. ఒకప్పుడు కులవృత్తులు ఆయా కులాల వారికి మాత్రమే పరిమితమయ్యేవి. కార్పొరేట్ రంగంలో వచ్చిన మార్పుల పుణ్యమా అని ఇప్పుడు అందరు లాభాలు ఉన్న వృత్తుల వైపు నడుస్తున్నారు. దీంతో కుల వృత్తిని నమ్ముకున్న వారు కుచించుకుపోతున్నారు. ప్రస్తుతం నాయీ బ్రాహ్మణులు అనుభవిస్తున్న పరిస్థితి ఇదే.. ఒక్కసారి వాస్తవంలోకి తొంగి చూస్తే..

**ఇదీ నేపథ్యం**

క్షౌరవృత్తి నిర్వహించేవారు తరతరాలుగా క్షౌర వృత్తితో పాటు తమ కులవృత్తి ఆచారం ప్రకారం వైద్యం, వాయిద్యం, సౌందర్య పోషణల ద్వారా



సమాజ సేవ చేస్తున్నారు. ఆధునికత చొరబడనంత వరకు వృత్తిదారుల జీవనానికి ఎలాంటి ఢోకా లేకుండా పోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ వైపు శరవేగంగా పరుగులు తీస్తున్న నేటి సమాజంలో అనూహ్య మార్పులు చోటుచేసు కున్నాయి. అలాంటి వృత్తుల్లో క్షౌర వృత్తి ఒకటి.

**వృత్తిదారులకన్నా వలసదారులే అధికం**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతం మినీ ఇండియాగా గుర్తింపు వచ్చింది. పరిశ్రమలు నెలకొల్పిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో జీవనాధారం కోసం ఎంతో మంది ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు చెందిన అనేక మంది వలస కార్మికులు ఇక్కడ సెలూన్‌లలో క్షౌరవృత్తి చేస్తున్నారు. దీంతో నిజమైన వృత్తిదారులకు గిట్టుబాటు జరగడం లేదు. అందమైన అలంకరణల సెలూన్‌లు ఏర్పాటు, అత్యాధునిక వసతులు కల్పించి భారీ సెలూన్‌లు, మెన్స్ పార్లర్‌లతో పాటు బ్యూటీ పార్లర్‌లు సైతం నిర్వహిస్తుండడంతో క్షౌరవృత్తిదారుల మనుగడ ప్రశ్నార్థకమైంది. జావేద్ హబీబ్ లాంటి అత్యాధునిక ఫ్రాంచైజీలు గ్రామీణ ప్రాంతాలకు రావడంతో క్షౌరవృత్తిదారుల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది. అనేక రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు ప్రత్యేక సెలూన్ ఏర్పాటు చేసి ఈ వ్యాపారం నిర్వహిస్తున్నారు. గతంలో స్థానిక నాయీ బ్రాహ్మణులు ఈ అంశం పట్ల స్పందించి ఇతరులు ఈ వృత్తి చేపట్టకుండా తమ కుటుంబాలను కాపాడాలని అనేక సందర్భాల్లో ధర్నాలు, రాస్తారోకోలు, ఘర్షణలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. చట్టాలు, నిబంధనల లొసుగులు వెరసి ఈ వ్యాపారంపై కార్పొరేట్ వర్గాలు పథకం ప్రకారం మార్కెట్‌లో చొరబడ్డారు. ఇప్పుడు అనేక సెలూన్‌లలో బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు చెందిన వలసవాదులు పనులు చేసుకుంటున్నారు. దీనిపై ఆధారపడ్డవారు ఇతర ఉపాధి మార్గాలను అన్వేషిస్తున్నారు.

**ఆరోగ్యాలు అంతంతమాత్రమే**
**క్షౌర వృత్తిదారుడు ప్రభాకర్**

కులవృత్తిని నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణులు అనారోగ్యంపాలై ఈ వృత్తిలో ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారని నటరాజ్ సెలూన్ నిర్వాహకుడు ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సెలూన్‌లలో పనిచేసే సందర్భంలో ఎక్కువ సమయం నిలబడడం వల్ల నరాలు దెబ్బతింటున్నాయని, కిడ్నీలు పాడైపోతున్నాయని వాపోయాడు. ఎంతో మంది క్షౌరవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, ఆధునిక సమాజంలో తమవృత్తిని ఇతరులు కూడా వ్యాపారపరంగా స్వీకరిస్తుండడంతో తమ జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.

## ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం..

**పరిగి రూరల్,నవంబర్ 07, ప్రభాతవార్త:** 6 ంచి 14 సంవత్సరాల వయసులోపు పిల్లలు విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల్లో చదువుకోవాలి. కానీ ఇటుకలు తయారు చేసే కార్మికుల పిల్లలు బట్టి లోనే బాల్యం మగ్గిపోతుంది. ఇటీవల పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ సమీపంలో ఓ ఇటుక బట్టీలో కార్మికుల పిల్లలతో సహ పని చేయించడం ప్రభాత వార్త కంటపడింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వివిధ రకాలుగా అవగాహన కల్పించినా, వ్యాపారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. బాల కార్మికులతో పనిచేయించడం ఏంటని యజమానిని అడగగా, పిల్లల తల్లిదండ్రులతో కలిసి వాళ్ల చేసుకుంటున్నారని, మాకు ఏం సంబంధం లేదని సమాధానం ఇచ్చారు. పుస్తకాలు, పె న్ను పట్టుకొని రాయాల్సి న చిన్నారులు మట్టి కలుపుతూ ఇటుకలు తయారు చేస్తూ కాలం సాగతిస్తున్నారు. తనిఖీలు చేయాల్సి న అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాల్సి న యంత్రాంగం బట్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. కనీసం ఇక్కడ పనిచేస్తున్న బాల కార్మికులకు విముక్తి కలిగించి మైనర్ బాలలకు విద్యాభ్యాసం అందించే విధంగా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

## బాలాజీ తాపీ మేస్త్రీ నూతన కార్యవర్గానికి సన్మానం



తాపీమేస్త్రీ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్,నవంబరు 7 ప్రభాతవార్త :** కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం బాలాజీ తాపీ మేస్త్రీ సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కాలే శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సిద్దిగారి మహేష్, గుర్రాల జంగయ్య, మల్లేష్ రాములు, నర్సింహ, కృష్ణ సంఘం సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సంఘం సభ్యులు, తాపీ మేస్త్రీ సంఘం సభ్యులు కోరిక మేరకు కమిటి హాల్లో, ఇన్సూరెన్స్ చేయిస్తామని (ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో) గూడూరు శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. తాపీ మేస్త్రీ సంఘానికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నూతన కార్యవర్గం కలసికట్టుగా పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్చనాయక్, చేగూరి వెంకటేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, మండల గౌడ సంఘం అధ్యక్షులు మలే మల్లేష్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు మంకీ శ్రీను, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

## పత్తి రైతులను మోసం చేస్తున్న సిసిఐ

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 7,ప్రభాతవార్త :** రైతులు కష్టపడి పండించిన పత్తి రైతులను సిసిఐ అధికారులు కాంటన్ మిల్లు యజమాని కలిసి మోసం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ ఆరోపించారు. గురువారం మండలంలోని పందిల్లలోగల బాలాజీ కాటన్ మిల్ యాజ మాన్యంతో సిసిఐ అధికారులు కుమ్మకై రైతులకు గిట్టుబాటు ధరను అందించడం లేదని ఈ విషయంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ బాలాజీ కాటన్ మిల్లు యజమాని కృష్ణమూర్తి సిసిఐ అధికారుల విషయంలో చీకటి ఒప్పందం జరిగిం దన్నారు.వారిద్దరి లాభాపేక్ష వల్ల పేద రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.వినతి పత్రం అందించిన వారిలో నాయకులు సంజీవరెడ్డి, రాజ్‌కుమార్, రఘుపతి, హన్మిరెడ్డి ఉన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు : ఎవో

**జగదేవ్‌పూర్, నవంబరు 7 (ప్రభాతవార్త):** రైతులు ఆయిల్‌ఫామ్ పంటలను సాగుచేసి ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు, హార్టికల్చర్‌ఆఫీసర్ సౌమ్యలు అన్నారు. గురువారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామపంచాయతీలో ఆయిల్‌ఫామ్ పంట సాగుపై రైతు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా రైతులు బంగారు భవిష్యత్తు ఉంటుందని, ఆయిల్‌ఫామ్ సాగు ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడి పొందవచ్చని అన్నారు. ఈ పంట సాగుకు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహాన్ని అందజేస్తుందని, ఆయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం రాయితీపై ఒక మొక్క రూ.20కే అందిస్తుందని, అదేవిధంగా డ్రిప్ పరికరాలు 80 నుండి 90 శాతం రాయితీపై అందించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని ఎక్కువ మొత్తంలో ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, మాజీ ఎంపిటిసి సావిత్రి నర్సింలు, నారాయణరెడ్డి, పద్మ, మాసూరి తిరుపతి, యాదగిరి, నర్సింలు, బాలకృష్ణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఛత్ పూజలో చెరుకు పంపిణీ

**పటాన్‌చెరు, నవంబరు 7, ప్రభాతవార్త:** ఉత్తరాది ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఛత్ పూజ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న గణేష్ మండపం దగ్గర స్థానిక కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి చెరుకును పంపిణి చేశారు.

## ఆవాలతో సిఎం చిత్రాన్ని చిత్రించిన రామరాజు

**గజ్వేల్ టౌన్, నవంబరు 7 (ప్రభాతవార్త):** సిఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డుగ్రహీత రామ కోటి రామరాజు గురువారం రేవంత్‌రెడ్డి చిత్రాన్ని ఆవాలుతో అద్భుతంగా చిత్రించి గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చిత్రాన్ని చిత్రించిన రామరాజు కళ ఎంతో గొప్పదని, ఇలాంటి కళాకారులు మన గ్రామంలో ఉండడం అదృష్టమన్నారు. సామాజికంగా, ధార్మికంగా ముందుండి ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించిన రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క రాములుగౌడ్, సాధక్‌పాషా, స్వామి, కొడకండ్ల బాలు, అహ్మదీపూర్ బాలు, దప్పు గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

**చేర్యాల, నవంబరు 7, ప్రభాతవార్త :** చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మైసగల్ల రాహుల్, తాడూరి భరత్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల లోపే చేస్తానని ఎన్నికముందు హామీ ఇచ్చి 11 నెలలైనా ప్రకటించకపోవడం సరైందికాదన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా జేఏసిగా ఏర్పడి అనేక పోరాటాలు నిర్వహించామని, ప్రస్తుతం కొందరు నాయకులు వ్యక్తిగత స్వార్థం కోసం కాంగ్రెస్‌లో ఉంటూ జేఏసి పేరిట పబ్బం గడుపుతున్నారని,అలాంటి వారు రోడ్లపైకి ధర్నా, రాస్తారోకోలకు వస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించకపోతే పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ నాయకులు సంజయ్, అఖిల్, నరేష్, రాజు, విక్రమ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి : తహసీల్దార్

**వెల్దుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త:** ధాన్యాన్ని దళారులకు అమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తహసీల్దార్ కృష్ణ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తి, హస్తాల్‌పూర్, నెల్లూరు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయభారత్ రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## మండలంలో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి సర్వే

**వెల్దుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుల గణన సర్వేను తహసీల్దార్ కృష్ణ పరిశీలించారు. గురువారం వెల్దుర్తి, శంశిరెడ్డిపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ప్రజలు ఎన్యుమరేటర్లు ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి సహకరించాలని కోరారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయభారత్ రెడ్డి, ఎన్యురేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## హస్తాల్‌పూర్‌లో పోస్టాఫీస్ ప్రారంభం

**వెల్దుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్తాల్‌పూర్‌లో గురువారం నూతనంగా తపాలా శాఖ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌ను ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ సందీప్ కులకర్ణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాల బట్వాడా, చిన్న మొత్తాల పొదుపు, ఖాతాల రికరింగ్ డిపాజిట్, సుకన్య పథకం, మహిళా సమ్మాన్ పథకం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలతోపాటు ప్రజలకు చేయూతగా నిలవాలనే సంకల్పంతో తపాలా శాఖ తమ ఖాతాదారులకు సేవలు అందిస్తుందన్నారు. తపాలా బీమాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. శాఖ సెక్రటరీ శివశంకర్, గ్రామ నాయకులు పాండురంగం, రమేష్, మాజీ ఎంపీటీసీ బాబు, మేల్ ఓవర్‌సిస్ విజయ్, కృష్ణ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మజార్, రాములుతదితరులు ఉన్నారు.

## బిజెపి క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న అరవింద్

**గజ్వేల్ టౌన్, నవంబరు 7 (ప్రభాతవార్త):** బిజెపి గజ్వేల్ మండల ఉపాధ్యక్షుడు బారు అరవింద్ గురువారం రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ నుంచి క్రియాశీలక సభ్యత్వం అందుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ గజ్వేల్ మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామన్నారు.

## మృతుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 7, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని అజయ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు.అయితే అజయ్ హుస్నాబాద్ లోని గాయత్రీ బ్యాంకులో ఖాతా కలిగి ఇన్సూరెన్స్ కలిగి ఉండగా బ్యాంకు ద్వార మంజూరైన ఇన్సూరెన్స్ రూ 1లక్ష చెక్కును అజయ్ తల్లి అనసూయకు బ్యాంకు మేనేజరు నారోజు రామకృష్ణ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా గురువారం రోజున అందజేశారు.చెక్కు అందిచిన వారిలో బ్యాంకు సిబ్బందితో పాటు మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

## తపస్ కార్యవర్గ బాధ్యులకు సన్మానం

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండల తపస్ ఉపాధ్యాయ సంఘం బాధ్యులను గురువారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సంఘం మండల అధ్యక్షుడిగా మల్లయ్యస్వామి(ధనసిరి జడ్పీ హెచ్‌ఎస్), ప్రధాన కార్యదర్శిగా మొగులయ్య(జాడి మల్కాపూర్ పాఠశాల)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా తపస్ అధ్యక్షులు దత్తాత్రి తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎంపికైన మల్లయ్యస్వామి, మొగులయ్యను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కార్య దర్శి నరసింహారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు తుక్కప్ప పాల్గొన్నారు.



## సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

**తహసిల్దార్ , ఎంపీడీవోలు ఎనిమిరేటర్లకు హితవు**

**తలకొండపల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కులగనన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జున ఎంపీడీవో శ్రీకాంత్ లు కోరారు. బుధవారం నాడు ఇంటింటి సర్వేలో భాగంగా మండలంలోని మొదటి విడతగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ని ఎనిమినేటర్లకు ఎంపీడీవో శ్రీకాంత్ తాసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సర్వే నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్ అంటించాలన్నారు. మండలంలో మొత్తం 12262 ఇండ్లకు గాను మొదటి విడతగా ఈనెల 7,8 తేదీలలో స్టిక్కర్ అంటించే కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. మొత్తం 120 మంది ఎని మిరేటరు , అందులో 107 మంది అంగన్వాడి , ఆయా కార్యకర్తలు, 37 మంది ఎస్జిటి ఉపాధ్యాయులను, పదిమంది సూపర్వైజర్లను గుర్తించినట్లు వారన్నారు. మొత్తం 54 కాలంలను పూర్తి చేసి వెంటనే అప్లోడ్ చేస్తామని వారన్నారు. బుధవారం మొదటి రోజులో భాగంగా కలకొండపల్లి వెల్జాల్ రాంపూర్ మెదక్ పల్లి తైకార గ్రామాలు పాల్గొని స్టిక్కర్ అందించే కార్యక్రమం పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

## ధర్మగిరి దేవాలయంలో అన్నదానం



**శంషాబాద్. నవంబర్ 7, ప్రభాతవార్త** శంషాబాద్ పట్టణంలోని శ్రీ ధర్మ సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే కార్తీక మాసంలో వచ్చిన మొదటి గురువారం కావడంతో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధరణి మాత. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు శివ సాయి దత్తు ఆధ్వర్యంలో గురువారం భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రతిరోజు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్తీక మాసం కావడంతో ఈ మాసంలో వచ్చిన మొదటి గురువారం కావడం మూలంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శంషాబాద్. మామిడిపల్లి. జల్పల్లి. కాటేదాన్. తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రంగపూర్‌లో ఒకే ఒక్కడు.. !

**గులాబీ దళానికి ఎదురొడ్డి పోరాడి.. నిలబడి గెలిచిన యువనేత**

**నందిగామ నవంబర్ 7 ప్రభాతవార్త** ధైర్యం,తెగింపు, తెగువ, పట్టుదల, సాధిం చాలనే తపన, ఆచంచలమైన ఆత్మవిశ్వాసం అతని బలం. ఇవన్నీ తన రాజకీయ గురువు, ప్రస్తుత యంగ్ డైనమిక్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ద్వారనే నేర్చుకున్నారు. రంగపూర్ లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయిన విపత్కర సమయంలో పార్టీని తన భుజస్కందాల మీద వేసుకొని అతడే ఓ సైన్యంలా నిలిచాడు. అధికార బిఆర్ఎస్ పక్షం నేతలు ఎన్నిజిమ్మిక్కులు, అడ్డంకులు, అవరోధాలు సృష్టించిన అవమాన పరిచిన, అవహేళన చేసిన ఓపికతో, సహనంతోశాంతి కాముకుడై ఓటరు దేవుళ్ళను ప్రాధే యపడ్డాడు విజయం సాధించాడు. అలుపె రుగని బాటసారి, కాంగ్రెస్ యువనేత, ఈ యేటి మేటి రంగాపూర్ యంగ్ లీడర్ ఆకుల జ్ఞానేశ్వర్. పార్టీకి సేవ చేసి, కష్టపడ్డ వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని ఆశిద్దాం.



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జ్ఞానేశ్వర్

## మాలలంతా ఐక్యమై హక్కుల సాధన కోసం ఉద్యమించాలి : లక్కమల్ల మారయ్య



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో మాల ఆత్మీయ సమ్మేళన గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

**యాచారం నవంబరు7,ప్రభాతవార్త :** మాలలంతా ఐక్యమై సత్తా చాటాల్సి న రోజు వచ్చిందని ఇబ్రహీంపట్నం మాల ఐక్యవేదిక కన్వీనర్ లకమల్ల మారయ్య పిలుపునిచ్చారు. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మాలఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం గోడపత్రికను విడుదల చేసి శనివారం నిర్వహించబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నవంబర్ 9 శనివారం ఉదయం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుందని నియోజకవర్గంలోని మాల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆత్మీయులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి పాల్గొనాలని తెలిపారు. న్యాయమైన రిజర్వేషన్ల కోసమే మాలలు పోరాటం చేయదల్చారని అందులో ఎలాంటి సందేహం లేదని, కొందరు దళిత నాయకులు స్వార్థం కోసమే రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని కోరుతున్నారని, గతంలో సుప్రీంకోర్టు వద్దని నేడు రాజకీయ లబ్ధి కోసమే అన్నదమ్ములను విడదీయడం కోసమే ఈ వర్గీకరణ కార్యక్రమం చేపడుతున్నారని మండిపడ్డారు. విడదీసి పాలించు అనే బ్రిటిష్ ఆలోచనలు నేడు కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తోందని అన్నారు. వర్గీకరణ చేపట్టాలని చూస్తున్న ప్రతి రాజకీయ పార్టీలకు నాయకులకు భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోడే బాలచందర్, సామర్తి మల్లేష్, హనుమన్ల కృష్ణ, ఈగల రాములు, బండి మహేష్, బండి నర్సింగ్ రావు, భర్తకి జగన్, నూకల అంగద్, ఎంజాల లక్ష్మయ్య, మాల కులస్తులు ,పెద్దలు, ఉద్యోగులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విపత్తుల నివారణపై అవగాహన

**గజ్వేల్ టౌన్, నవంబరు 7 (ప్రభాతవార్త):** పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల బాలుర జూనియర్ కళాశాలలో అగ్ని ప్రమాదాలు, వివిధ రకాల విపత్తుల నివారణ కోసం అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక సేవా సిబ్బంది వివిధ రకాల విపత్తుల నుండి, అగ్ని ప్రమాదాల నుండి ఏ విధంగా బయటపడాలో పలు రకాల మార్గాలను డెమో ద్వారా వివరిస్తూ చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, గజ్వేల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది, కళాశాల సీనియర్ లెక్చరర్లు వెంకటరమణ, రాజిరెడ్డి, ప్రకాష్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుస్థిర పాలన

## మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్



రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన నియోజక వర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 7, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయంలో సుస్థిర పాలన సాగుతుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు.

పోచారం మున్సిపల్ పరిధిలోని ఎన్‌టీపీసీ చౌరాస్తా వద్ద దాదాపు 30 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణపనులకు వజ్రేశ్ యాదవ్ భూమిపూజ చేశారు. నియోజకవర్గానికి ప్రత్యేకంగా కేటా యించిన పదికోట్ల నిధుల నుండి పోచారం మున్సిపల్‌కు 30 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు బాలగోని వెంకటేశ్ గౌడ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కర్రె రాజేశ్, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఏర్ర రాజు, పి.నర్సింగ్‌రావు, ఎం. సుధాకర్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏర్ర మాధవి పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు వస్తాయి



సభ్యత్వం నమోదు చేస్తున్న నాయకులను సన్మానిస్తున్న సభ్యులు

**కొత్తూర్, నవంబరు 7, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని బీజేపీ వంద సభ్యత్వాలు పూర్తి చేసిన వారికి సన్మానాలు చేశారు. కొత్తూర్ మండలంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు 100సభ్యత్వాలు పూర్తి చేసిన వారిని పార్టీ మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ అమ్దా పూర్ నర్సింహాగౌడ్, పాల్గొన్నారు.

కొత్తూర్ మండలంలోని వందకుపైగా బీజేపీ సభ్యత్వాలు పూర్తిచేసిన నాయకులకు, కార్య కర్తలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరువిష్ణు వర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరంవిష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ బూత్‌లలో 200 సభ్యత్వాలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. పార్టీలో కష్టపడ్డ వాళ్లకే పదవులు వస్తాయన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే అత్యధికంగా సభ్యత్వాలు క్రియాశీల సభ్యులుగా చేరాలన్నారు. అందె బాబయ్య మాట్లాడుతూ....త్వరలో సభ్యత్వం ముగుస్తుందని, సభ్యత్వం చేయని ప్రతి కార్యకర్త త్వరలో వంద సభ్యత్వం పూర్తి చేసి క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలన్నారు. రంగారెడ్డి జిల్లాలోనే షాద్‌నగర్‌లో అత్యధికంగా సభ్యత్వం చేయడం జరిగిందన్నారు. నర్సింహ్మాగౌడ్ మాట్లాడుతూ.... నాలుగు రోజుల్లో సభ్యత్వం ముగుస్తుందని, ఇంకా 100సభ్యత్వం పూర్తిచేయని వారు త్వరలో పూర్తి చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మోహన్‌సింగ్, శ్రీనివాస్,బీజేపీ సభ్యత్వ ప్రముఖ్ బావండ్ల మాణిక్యం, సహప్రముఖ్ అత్తాపూర్ మహేందర్‌రెడ్డి, కుమార్, గణేష్, అంబటి శ్రీశైలం, ఎమ్మె వెంకటేష్, నర్సింహా,మధుసూదన్, మహేష్, ప్రశాంత్,ఇంద్రాసేనారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీను, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రెండవ రోజు ఇంటింటి సర్వే స్టిక్కర్ల ఏర్పాటు

**నవాబుపేట, నవంబరు7, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేకార్యక్రమంలో భాంగంగా గురువారం రెంవరోజు ఇళ్ళకు స్టికర్లు ఏర్పాటు కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా నిర్వహించారు. పర్యవేక్షునిగా విధులు నిర్వహిస్తున్న అధికారి అజయ్‌కుమార్ సర్వే నిర్వహణ సరళిని మండల కేంద్రంలో పరిశీలించారు. నిర్ధేశించిన నిబంధనల ప్రకారం సర్వే విధానం కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం స్టిక్కర్ల ఏర్పాటు కొనసాగుతున్నదని అన్నారు. ఇళ్ళ వివరాలు గుర్తించి అనంతరం పూర్తి సర్వే కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఎన్యూమరేటర్ల సరైనా విధంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు.



మండల కేంద్రంలో స్టిక్కర్లను పరిశీలిస్తున్న పర్యవేక్షుడు అజయ్‌కుమార్

# మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత




సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**షాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** మానవ అక్రమ రవాణా నిర్మూలన ప్రజలందరు భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్, ప్రజ్వల ప్రాజెక్ట్ మేనేజర్ బాల రామ కృష్ణ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో షాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపీడీవో అపర్ణ మాట్లాడుతూ.... మానవ అక్రమరవాణ ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతోమంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. పేద,మధ్య తరగతి, వలసకార్మికుల అమ్మా యిలు, మహిళలు ఎక్కువగా గురవుతున్నారన్నారు. ఉద్యోగం, ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసి ఇతరరాష్ట్రాలకు తరలిస్తు న్నారన్నారు. ఎంఈవో లక్ష్మణ్ మాట్లాడతూ.... ఔమానవ అక్రమ రవాణాను అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించుకోవచ్చుని, అత్యంత వేగంగా విస్తరిస్తున్న సామాజిక సమస్య, ప్రతిరోజు ఎంతోమంది అమ్మాయిలు, మహిళలు దీనిబారిన పడు తున్నారన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిటీచర్ తమ పరిధిలోని విద్యార్థులకు అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కోసం ప్రజ్వల సంస్థ గత 28సంవత్సరాల నుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తు 28,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. ఈసంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సునీతకృష్ణన్ సంబంధిత ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, పోలీస్, జూడిషియల్, ఎడ్యుకేషన్, డిపార్ట్‌మెంట్ల సహకారంతో పనిచేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలోని టీచర్స్‌కి శిక్షణ ఇచ్చి వారి ద్వారా పాఠశాలలో అవగాహన కార్య క్రమాలను చేస్తూ ఏమైన సమస్యలుంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించలో శిక్షణలో నేర్చుకోవడం జరుగుతుందన్నారు. లైంగిక వ్యాపారంలోకి వెళ్లిన అమ్మాయిల పరిస్థితులు ఎలాఉంటాయనని, సైబర్ ట్రాఫికింగ్ వివరిస్తూ ప్రతి పాఠశాలలో విద్యార్థి జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి వారి ద్వారా అక్రమ రవాణా సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమం ప్రజ్వల తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్‌కుమార్,సిబ్బంది అంబర్‌సింగ్, మిథాళిరాజ్, కేశవ్, షాబాద్ మండలం టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణనతో బిసిలకు మేలు

**ఘట్‌కేసర్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన కులగణనకు అందరూ సహకరించాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర కుల సర్వే కార్యక్రమం ప్రారంభం అయ్యింది. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ఫారాలలో కుటుంబాల వివరాలను సేకరిస్తున్నారు.

ఎదులాబాద్ రోడ్డు బొక్కొనిగూడలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సర్వేను పరిశీలించి మాట్లాడారు. కులగణన ద్వారా దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని ప్రజలు కులగణన సర్వేకు సహకరించి పూర్తి వివరాలు ఏనుమురేటర్లకు తెలియజేయాలన్నారు. ఎన్నికల సమయంలో కులగణన చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా రాహుల్‌గాంధీ నిర్ణయానికి అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి బీసీ కులగణన చేపట్టారని పేర్కొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, సల్లూరి నాగజ్యోతి, బర్ల శశికళ దేవేందర్, కడుపొల్ల మల్లేశ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక 2 సంజీవరెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, బొంత వెంకటేశ్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎం.ఎ.రహమాన్ పాల్గొన్నారు.



బొక్కోనిగూడ రోడ్డులో ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

## బాలుడు అదృశ్యం

**మేడ్చల్, నవంబరు 7. ప్రభాతవార్త :** అనాద ఆశ్రమం నుంచి పాఠశాలకు వెళ్లిన ఓ బాలుడు అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ శివారులో గల కృషి హోం ఆనాద పిల్లల ఆశ్రమంలో ఉంటున్న కొమ్మరి అరవింద్ (15)గౌడవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువు కుంటున్నాడు. రోజు మాదిరిగా ఈ అక్టోబర్ 26న ఉదయం పాఠశాలకు వెళ్లి తిరిగి సాయంత్రం ఆశ్రమానికి రాలేదు. దీంతో అతని కోసం పరిసర ప్రాంతంలో వెతికినా అచూకి లభించకపోవడంతో ఆశ్రమ నిర్వ హకులు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



చట్ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 07) :** ఎంతో భక్తి శ్రద్ధలతో ఉత్తర భారతీయులు ప్రతియేటా జరుపుకునే చట్ పూజలతో అందరు సంతోషంగా ఉండాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. షాద్‌నగర్‌లో గురువారం నిర్వహించిన చట్ పూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహారీలు, ఉత్తరప్రదేశ్, గుజరాతీ భక్తులు చట్ పూజలను ఎంతో వైభవంగా జరుపుకుంటారని, ఈ పూజల్లో మహిళలు రోజంతా ఉపవాస దీక్షలు పాటించి, సాయంత్రం సూర్యుడికి, చెరువుకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ తమ భర్తల సమక్షంలో ఉపవాస దీక్షలను విరమించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్, చింటు, నాయకులు పిల్లి శేఖర్, చెట్ల నర్సింహ్మా, జూపల్లి శంకర్, అడ్డు, రవి యాదవ్, అశోక్, గుడ్డు యాదవ్, బాబ ఘోరి, నవీన్, చెర్క శివ, శ్రీకాంత్, రాజశేఖర్, శ్రీనివాస్, నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగ పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



రైతుపంట పొలాలను పరిశీలిస్తున్న ఏఓ తులసి

**దుద్యాల్,నవంబరు 07, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని అంసాన్ పల్లి గ్రామనికి చెందిన పలువురి రైతు పొలాలను మండల వ్యవసాయ అధికారి తులసి సందర్శించారు. రైతు తెల్ల నరేష్ వేరుశనగ పంటను దుద్యాల మండల వ్యవసాయ అధికారి పరిశీలించి, పంట చీడ పీడల గురించి వివరించారు. వేరుశనగలో వచ్చే లద్దెపురుగు, పచ్చ పురుగు, పెనుబంక, జీడలు ఆశిస్తున్నాయని, లద్దెపురుగు, పచ్చపురుగు నివారణకు క్లోరాంత్రనిలిప్రోల్ 18.5%లీఅ, పెనుబంక, తెల్లదోమ, జీడ నివారణకు థైమితోయేట్ 30 శాతం వాడాలని ఏఓ సూచించారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు

**బొంరాస్‌పేట్, నవంబరు7,ప్రభాతవార్త :** గురువారం 145 మంది విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ ౨ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోంరాస్ పేట్ మండల కేంద్రము లో పరీక్షా నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష నిర్వహణ ఇంచార్జ్ హెడ్ మాస్టర్ శివరాజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బాకారం చంద్రశేఖర్,ఇజాజ్ హైమద్, పి.అనిల్ కుమార్, బాకారం మల్లయ్య. మాధవ రెడ్డి, సుశీల, రిజ్వాన, వందన, నర్సిములు, గోపాల్, మధుకరు, పండరి, మహేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు

**వర్గల్, నవంబరు 7 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో కార్తీక మాసం పురస్కరించుకొని 6వ రోజు గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన మహిళా భక్తులు స్వామివారి సన్నిధిలో స్వామివారి నామస్మరణ చేస్తూ కార్తీక దీపాలు వెలిగించారు. కార్తీక పురాణములో భాగంగా ఆరవ అధ్యాయము దీప దాన మహిమలు మరియు లుబ్ద వితంతువు ముక్తి వృత్తాంతము శ్రీ తెగుళ్ల గోపాలకృష్ణచే ప్రవచించబడింది దిపోత్సవ కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ, సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, నవంబరు 7 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన కోనమైన మదారి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి పాండుగౌడ్ గురువారం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు మ్యాకల శ్రీనివాస్, బాలస్వామి, నర్సింలు, షాదుల్లా ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని హుగ్గెల్లి గ్రామానికి చెందన సతీష్‌కుమార్‌కు 36వేలు, మిర్జాపూర్ గ్రామానికి చెందిన ముకీం ఆహ్మద్‌కు 12వవేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, సొసైటీ చైర్మన్ మచెందర్, నాయకులు రాములు, దత్తరెడ్డి, ఇమ్రాన్, చిన్నరెడ్డి, విజయ్ రాథోడ్ మోహన్, రాథోడ్ తదతరులు పాల్గొన్నారు.

## సివి రామన్‌కు ఘన నివాళి

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 7, ప్రభాతవార్త :** ఆసియా ఖండంలో మొదటి నోబెల్ బహుమతి పొందిన మేదావి సర్ సివి రామన్ అని ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత భారతీయ ౨శాస్త్రవెత్త సర్ సివి రామణ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కోహెడ, నవంబరు 7, ప్రభాతవార్త :** మండలంలోని సముద్రాల గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా శుక్రవారం రోజున సముద్రాల గ్రామ పంచాయతీ వద్ద గల 11కేవి ,ఎల్‌టి లైన్ షిఫ్టింగ్ పనులు జరుగుతాయని,కావున విద్యుత్ సరఫరాను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని ఎస్పిడిసిఎల్ ఏఈ(అసిస్టెంట్ ఇంజనీర్) బి మనోజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఇందుకు సహకరించాలని ఆ ప్రకటనలో కోరారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**అక్కన్నపేట, నవంబరు 7, ప్రభాతవార్త :** ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఏపిఎం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాం బాబునాయక్ అన్నారు. గురువారం అక్కన్నపేట మండలం మోత్కులపల్లి పెద్దతండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ. 2320, బి గ్రేడ్‌కు రూ. 2300 ఉందన్నారు. ధాన్యాన్ని కల్లాల వద్దే ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, గొర్ల ఐలేష్‌యాదవ్, కుమార్‌యాదవ్, సుక్క, సమ్మయ్య,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుభాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

## దేవుళ్లపై దాడులు అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

**షాబాద్,నవంబరు 7, ప్రభాతవార్త :** హిందూ దేవుళ్లపై దాడులు అరికట్టడంలోప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భజరంగ్‌దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ అన్నారు. గురువారం షాబాద్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంపై దాడి మరవకముందే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలోనవగ్రహాలను పగులగొట్టడం ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు.తెలంగాణలో రోజురోజుకు పెరుగుతున్న దాడులు నివారించడంలో పోలీస్‌శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. విగ్రహాల ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. అన్ని మండలలాల్లో ఉన్న దేవాలయాల దగ్గర స్థానికులతో కలిసి సీసీ కెమెరాలను బిగించి, పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు

## కబడ్డీ పోటీలకుఎంపికైన ఆకాశ్‌కు సన్మానం



ఆకాష్‌ను సన్మానిస్తున్న హనుమంతు ముదిరాజ్

**పరిగి రూరల్,నవంబర్ 07, ప్రభాత వార్త:** బుధవారం భువనగిరి యందు జరుగు తున్నటువంటి అండర్ 14బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వి.ఆకాశ్‌అనే విద్యార్థి ఎంపిక య్యాడు. పాఠశాల డైరెక్టర్, చైర్మన్ కే, హ ౨మంతు ముదిరాజ్ శాలువాతో సన్మా నించారు. ఈసందర్భంగా హ ౨నుమంతు ముదిరాజ్ మాట్లాడ ుతూ, భవిష్యత్తులో మంచి ఉన్నతమైన శిఖరానికి వెళ్లాలని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తరఫు రాష్ట్ర స్థాయికి ఆడనున్న విద్యార్థి మనోధైర్యాన్ని ఇచ్చి మన ప్రాంతంలో అట్టడుగు వర్గాల వాళ్లకి నా వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటదని తెలిపారు. గిరిజన తండాల నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన విద్యార్థి కి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఇటువంటి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని, ఈ ప్రాంత ప్రజలు గర్వపడతారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యయుడు శ్రీ ౨నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపై మండల ప్రత్యేక అధికారి సీరియస్



ఎ న్యుమరేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల ప్రత్యేక అధికారి మల్లేశం

**ధారూరు, నవంబరు 07, ప్రభాతవార్త :** కులగణన సర్వేపై జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ( మండల ప్రత్యేక అధికారి) మల్లేశం అధికారులపై మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని ధారూర్ గ్రామ పంచాయతీ ఇంటింటా కులగణన సర్వేను ఆయన పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా సర్వేలో ధారూర్ మండలం వె ౨కంజలో ఉండడంతో ఎ న్యూమరేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరును మార్చుకోవాలని, లేదంటే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. ఆయనతో పాటు మండల అభివృద్ధి అధికారి నర్సింలు, మండలపంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజ్యానాయక్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# సమాజానికి ఆధ్యాత్మిక భావన అవసరం

**కొత్తూర్, నవంబరు 7, ప్రభాతవార్త :** నేటి సమాజానికి ఆధ్యాత్మిక భావన చాలా అవసరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్‌మండలంలోని వై.ఎంతండాలో గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్మించబోయే లింగ బస వేశ్వర స్వామి ఆలయం, హనుమాన్ దేవాలయాలు నిర్మాణానికి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిద్దపూర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆలయాలు నిర్మించడం ద్వారా గ్రామాభివృద్ధికి, సాంస్కృతి పరిరక్షణకు ఈ ఆలయాలు ఎంతో ప్రాధ్యానత కలిగినవన్నారు. దేవాలయ నిర్మాణం ద్వారా గ్రామంలో శాంతి, ఐక్యత పెరుగుతాయని ఆశాభావంవ్యక్తం చేశారు. గ్రామపెద్దలు, స్థానికులు ఎమ్మెల్యేకు తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూర్‌మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఎస్బీపల్లి ప్రభాకర్, కొమ్ముకృష్ణ, ఉమ్మడి కొత్తూర్ మండల నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.



ఆలయాలు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

## ఫార్మా కంపెనీ వద్దని డిప్యూటీ తహసీల్దార్ కు వినతి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అదిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

**దుద్యాల్,నవంబరు 07, ప్రభాతవార్త:** ఫార్మ కంపెనీ ఏర్పాటు చేయవద్దని గురువారం డిప్యూటీ తహసీల్దార్‌కు ఆయా గ్రామాల ప్రజలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, దుద్యాల మండలంలోని హకీంపేట్, లగచర్ల, రోటిబండ తండా, పుల్చర్లకుంట తండా, పోలేపల్లి గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకులు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీకి ఎట్టి పరిస్థితుల్లో తమ భూములు ఇచ్చేదిలేదని, తమ గ్రామాల్లో ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టవద్దని, ప్రజా భిప్రాయ సేకరణను బహిష్కరిస్తామని ఎమ్మా ర్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఉపతహసిల్దార్ వీరేష్‌బాబు కి వినతి పత్రం అందజేశారు లో ఫార్మా బాధిత గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మందిరాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేయాలి




**ఘట్‌కేసర్, నవంబరు 7, ప్రభాతవార్త:** సర్వమతాల ప్రార్థణ మందిరాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా దేవాలయాలు, మసీ దులు, చర్చీల మత పెద్దలతో రక్షణ, భద్రతా చర్యలపై చర్చించారు. సమావేశంలో డిఐ జె. శ్రీనివాస్, ఎస్ఐలు జి. నర్సింహ్మా, బి. ప్రభా కర్‌రెడ్డి, బి.శ్రీకాంత్, పాల్గొన్నారు.